## నెల్లూరు సంగతులు

ఎన్నాళ్లకెన్నాళ్లకు ఒక మంచి డిఇఓ

# విద్యాభిమానుల అండ మీకుంటుంది - జంకు లేకుండా కొరడా ఝుళిపించండి!

చాన్నాళ్లకు నెల్లూరుకు ఒక మంచి డిఇఓ వచ్చారు. ఆయన పేరు - కృష్ణారావు! అయితే ఉత్తి దద్దమ్మలు. లేకుంటే బదులను గుటుక్కున మింగేసే బరి తెగింపు దారులూ మాత్రమే డిఇఓలుగా రావడం ఆనవాయితీగా నడిచింది - గత పది పన్నెండేళ్లుగా! దానితో ఆ ఆఫీసంటేనే అలుసై పోయింది - అందరికీ! డిఇఓ పదవికి గడ్డి పోచంత విలువ కూడా లేదు. ఆ ఆనవాయితీకి బ్రేక్ వేస్తున్నారు - కృష్ణారావు గారు! ఆయన ఎక్కడి వాడో, ఎక్కడి నుంచి వచ్చాడో ఈ విలేకరికి తెలియదు. కానీ డిఇఓల కులంలో తప్ప పుట్టాడని మాత్రం చెప్పకుండానే అర్థమై పోతున్నది. ప్రైవేటు స్కూళ్ల వ్యాపారానికి పదవ తరగతి, ఏడవ తరగతి పరీక్షలు ఎంత కీలకమైనవో చెప్ప పనిలేదు. వాటిలో ర్యాంకులు వస్తేనే స్కూళ్లకు భవిష్యత్తు. చదువు చాది పోస్తే వచ్చే ర్యాంకులు ఎందుకూ చాలవు. అందువల్ల పరీక్షల్లో మతలబులు సృష్టించడం స్కూళ్ల యజమానులకు అలవాటు. తమ పిల్లలు పరీక్ష వ్రాసేటప్పుడు తమ టీచర్స్‌నే ఇన్విజిలేటర్లుగా పంపించడం; సెల్ఫ్ సెంటర్లు నడపడం ఆ మతలబులలో కొన్ని. ప్రైవేటు స్కూళ్ల మధ్య వున్న అవగాహన వల్ల ఏ స్కూలు టీచరైనా పరీక్ష వ్రాసే సమయంలో పిల్లలకు అన్ని ప్రోత్సాహకాలూ అందిస్తారు. కొందరైతే ఏకంగా బోర్డు మీదే సమాధానాలు వ్రాసి సహకరిస్తారు. డిఇఓల లాలూచీతో కొన్నేళ్లుగా నడిచి పోతున్నది విద్యా బూటకం. కృష్ణారావు గారు దాన్ని కఠినంగా నిలిపేశారట. పదవ తరగతి పరీక్షల్లో కొంత వరకు జరిగిన ఆ ప్రయత్నాన్ని - ఏడవ తరగతిలో పూర్తిస్థాయిలో ప్రయోగించ చూస్తున్నారు - డిఇఓ గారు. పరీక్షా కేంద్రాలలో ఇన్విజిలేటర్లుగా ప్రైవేటు టీచర్లను మానేసి - కేవలం ప్రభుత్వ టీచర్లనే నియమించారట. స్కూళ్ల యాజమాన్యాలకు దీనితో గొంతులో పచ్చి వెలక్కాయ పడింది. నలుగురైదుగురు పలుకుబడి కలిగిన స్కూలు యజమానులు డిఇఓ ఆఫీసుకు దండెత్తి వెళ్లారట. ఎంత వాదన చేసినా, ఎన్నెన్ని

తరువ 11వ పేజీలో



పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య మౌలిక సదుపాయాల సంస్థ డైరెక్టర్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

# పెద్దాస్పత్రి రోగులకు ఆకలి రోగం!

నెల్లూరు పెద్దాస్పత్రి, క్షయ, జూబ్లీ, చిన్న పిల్లల ఆస్పత్రుల్లో చికిత్స పొందే రోగులు ఆహారం కోసం అలమటించాల్సి వస్తున్నది. ప్రభుత్వం నుంచి తలసరి గ్రాంటు విడుదలవుతున్నా ఈ మొత్తంలో స్వాహాల పర్వమే ఎక్కువగా వుండడంతో రోగులు ఆకలి రోగం బారిన పడ్తున్నారు. పెద్దాస్పత్రిలో చేరి చికిత్స పొందే రోగికి భోజనానికి రోజుకు 11.50 పైసలు, క్షయ ఆస్పత్రిలో చికిత్స పొందే వారికి 14 రూపాయల వంతున ప్రభుత్వం మంజూరు చేస్తుంది. వైద్య విధాన పరిషత్ పరిధిలోకి వచ్చే పెద్దాస్పత్రి, క్షయ, జూబ్లీ, చిన్న పిల్లల ఆస్పత్రులకు ప్రతి ఏడాది టెండర్లు పిలిచి ఆహార పంపిణీ కాంట్రాక్టులు ఇవ్వాల్సి వుంది. కాని ఈ నాలుగు ఆస్పత్రులకు గత 12 ఏళ్లుగా ఒకరే ఫుడ్ కాంట్రాక్టర్‌గా కొనసాగుతున్నారు. పురుగు పట్టిన బియ్యంతో వండే అన్నం, నీళ్ల కూరల తయారీలో ఈ కాంట్రాక్టర్ స్పెషలిస్ట్. ప్రతినిత్యం ఆస్పత్రిలో రోగులకు పెట్టే భోజనాన్ని డైటీషియన్ తిని రుచి చూడాలి. ఆస్పత్రి సూపరింటెండెంట్,

**కలెక్టర్ గారూ - కాస్త గమనించండి సార్!**

కోఆర్డినేటర్ ఈ భోజనాన్ని పరిశీలించాలి. కాని ఒక్కరోజు కూడా ఈ ముగ్గురూ రోగులకు సరఫరా చేసే భోజనాన్ని రుచి చూసిన పాపాన పోలేదు. క్షయాస్పత్రిలో అప్పుడప్పుడు మాంసాహారం పెట్టాల్సి వున్నా పట్టించుకోరు. తమ మామూళ్లు తీసుకొని గమ్మునుండి పోతున్నారు. చాలీ చాలని, నాసిరకంగా వుండే భోజనం తినలేక రోగులు బయట హోటళ్ల నుంచి తెప్పించుకొంటుండగా; నిరుపేదలు అర్థాకలితో అలమటిస్తున్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో పరిస్థితుల మెరుగుకు అవిశ్రాంత కృషి చేస్తానని శపథం చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య మౌళిక సదుపాయాల సంస్థ డైరెక్టర్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఈ వ్యవహారం చక్కబడేలా ప్రయత్నిస్తే బాగుంటుంది.

### ఎక్సైజ్ శాఖపై తిరుగుబాటు!

జిల్లాలో బ్రాందీషాపుల కోసం దరఖాస్తు చేసిన వ్యక్తులు తాము కట్టిన డిడిల కోసం 12తేది ఎక్సైజ్ కార్యాలయం వద్ద అధికారులపై తిరగబడి నానా గందరగోళం సృష్టించారు. పోలీసు రంగ ప్రవేశం చేసి పరిస్థితి చక్కదిద్దాల్సి వచ్చింది. జిల్లా మొత్తం మీద వున్న 391 బ్రాందీషాపుల కోసం 12,600 మంది దరఖాస్తు చేశారు. వీరంతా డిపాజిట్‌గా 130 కోట్ల రూపాయలను ఫిబ్రవరి 18తేది ఎక్సైజ్ కార్యాలయంలో డిడిల రూపంలో చెల్లించారు. లాటరీ పద్ధతిలో షాపుల కేటాయింపు నిర్ణయాన్ని

తరువ 11వ పేజీలో

# పోలీస్ స్టేషన్లలో పంచాయతీలు

### ఏసిబి కన్నేసిందట!

నెల్లూరు నగరంలోని పోలీస్ స్టేషన్లకు ఫిర్యాదును ఇవ్వను వెళ్లాలంటే బాధితులు భయపడుతున్నారు. న్యాయం కోసం వెళ్తే రాజీలకు అంగీకరించక తప్పదన్న ధోరణిలో స్టేషన్లలో పంచాయతీలు జరుగుతున్నాయి. సాయంత్రమైతే చాలు నగరంలోని పోలీస్‌స్టేషన్ల ఎదుట జనాలు పెద్ద సంఖ్యలో నిలబడి వుంటున్నారు. చీటీలు ఎగ్గొట్టిన కేసులు, ఇళ్ల అమ్మకాలు, ప్లాట్ల గొడవలు, వడ్డీకి డబ్బులు తీసుకొని ఎగనామం పెట్టిన వ్యవహారాలన్నీ ఈ పంచాయతీల్లో పరిష్కరిస్తారు. ఎస్ఐలు కొందర్ని ఏజంట్లుగా నియమించుకొని రాజీల పంచాయతీలు నిర్వహిస్తున్నారు. స్థాయిని బట్టి ఈ పంచాయతీకి కమీషన్ పుచ్చుకొంటున్నారు. ఈ వ్యవహారాల్లో పడి పోలీసులు మామూలు కేసుల దర్యాప్తు వ్యవహారాన్నే మర్చి పోయారు. ఏమైనా కేసులొస్తే డబ్బులిస్తేనే నమోదు చేస్తారు; లేకుంటే ఎవరైనా రాజకీయ నాయకుల చేత ఫోన్ చేయించాలి. నగరంలోని పోలీస్ స్టేషన్లలో పెచ్చు పెరిగి పోయిన పంచాయతీలు, వసూలు చేస్తున్న మొత్తాలపై ఏసిబి అధికారులు కన్నేసి వున్నారని వినికిడి. భూవివాదాలు, కుటుంబ గొడవల్లోనూ పెద్ద మొత్తాలు వసూలు చేస్తున్నారు. రాజీల పంచాయతీ ద్వారా వసూళ్లు చేసిన మొత్తాలు పంచుకోవ

తరువ 11వ పేజీలో




# గద్దర్ రాయబారం

మొదటి పేజీ తరువాత

దాన్ని తాను పోస్ట్‌మాన్ వలె నక్సల్స్‌కు చేర్చడానికి ఒప్పుకున్నాను అని మాత్రమే చెప్పారు గద్దర్. అది నిజమే కావచ్చు కానీ; అందుకోసమే ఆయన ముఖ్యమంత్రి వద్దకు వచ్చారని భావించలేము. ఈ అనుకోని కలయికకు ఏదో బలీయమైన కారణం వుంది. అదేమిటో మాత్రం అంతుబట్టడం లేదు.

నక్సలైట్లతో చర్చలు విఫలమైన తర్వాత వారి నియంత్రణ వ్యవహారం రాజకీయ నాయకత్వం నుంచి పోలీసుల చేతికి వెళ్లిపోయింది. హోంమంత్రి, ముఖ్యమంత్రి ప్రమేయమే లేకుండా డిజిపి స్థాయిలోనే నిర్ణయాలు జరిగి; కూంబింగ్‌లు, వెంటాడడాలు, వేటాడడాలు, లొంగుబాట్లు వంటివి జరిగి పోతున్నాయి. ఎంత అరిచి గీపెట్టినా నక్సల్ అగ్రనేతల వేటను మానడం కానీ; ఎన్‌కౌంటర్లు ఆపడం కానీ చేయడం లేదు పోలీసులు. మరొక ప్రక్క కేంద్రం కూడా నక్సల్స్ సమస్యను తీవ్రంగా పరిగణిస్తున్నది. దాన్నొక జాతీయ సమస్యగా పరిగణించి సైన్యాన్ని దింపే అవకాశాలు కన్పిస్తున్నాయి. రాష్ట్రంలో తెలుగుదేశం పోయి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తమ వుద్యమాన్ని బలోపేతం చేసుకోగలమన్న ఆశతో వుండినారు నక్సలైట్లు. చర్చల ప్రక్రియ వారికి బాగా కలిసి వచ్చింది. అయితే అంత అర్ధాంతరంగా ఆ బంధం తెగిపోవడం మావోయిస్టులకు ఇబ్బందికరం అన్నది నిర్వివాదాంశం. మరొక ఆరు నెలల పాటు ప్రభుత్వంతో చెలిమి నాటకం నడిచి వుంటే వారు కొత్తగా రిక్రూట్ చేసుకున్న క్యాడర్‌కు శిక్షణ ముగిసి వుండేది. ఆయుధ సేకరణ పూర్తి అయి వుండేది. మధ్యలోనే యుద్ధం మొదలు కావడంతో సరైన శిక్షణ లేని కార్యకర్తలు, పోలీసులకు సులభంగా లొంగి పోతున్నారు. పటిష్టమైన ప్రణాళికతో పోలీసులను ఎదుర్కొనే సామర్థ్యం పలు దళాలకు ఇంకా ఏర్పడలేదు. విస్తృత స్థాయిలో బలం పెరిగినా దాని ప్రభావం వుద్యమం మీద ప్రగాఢంగా మాత్రం లేదు. ఈలోగా చర్చలు ఆగిపోవడం; కేంద్రం సైన్యాన్ని దింపే సూచనలు కన్పడడం; పోలీసులు నిర్దయంగా తమ అగ్రనేతలను లక్ష్యంగా పెట్టుకుని వేటకు దిగడం; మావోయిస్టులపై మరొకసారి నిషేధం విధించే పరిస్థితి తలెత్తడం వంటివి వారిని కలవర పరుస్తున్నాయి. చర్చల నుంచి వైదొలగుతున్నామని ప్రకటించినా; మావోయిస్టుల ప్రాతినిధ్యాన్ని వదులుకున్నానని చెప్పినా చివరిసారిగా మరొక ప్రయత్నం చేసి చూడడం కోసమే గద్దర్ ఈ రాయభారం తలపెట్టాడన్నది పరిశీలకుల వూహ. రాష్ట్రంలో శాంతి అవసరాన్ని రాజశేఖరరెడ్డికి మరొకసారి చెప్పి చూడడం అన్న ఆశతోనే గద్దర్ వచ్చాడని భావిస్తున్నారు. అయితే రాజశేఖరరెడ్డి నుంచి ఆయనకు సంతోషకరమైన హామీ ఏదీ లభించినట్లు లేదు. ఆయుధాలు వదలనిదే చర్చలు జరపడానికి కేంద్రం ఒప్పుకునేటట్లు లేదని; పరిస్థితి తన చేయిదాటి పోయిందని మాత్రమే చెప్పి పంపారని తెలుస్తున్నది.



నెల్లూరు ఆర్.ఆర్.స్ట్రీట్‌లో లక్ష్మి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ షోరూంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి. ప్రక్కన ఖాజావలి, షోరూం అధినేత రమణరావు.

## పనబాక

2వ పేజీ తరువాత

అదేమంటే నీటి సంఘాల ఎన్నికల దృష్ట్యా బదలీలు నిలిపినట్లు చెబుతున్నారు. రాజకీయ వత్తిళ్లు అంటే ఎట్లా వుంటాయో; కాలం కలిసి రానప్పుడు వాటికి తలవంచక తప్పని దుర్గతి ఎట్లా ఎదురౌతుందో - బహుశా కలెక్టర్ రాజశేఖర్‌గారికి ఇదే తొలి అనుభవం కావచ్చు. రాజకీయవాదుల ఇష్టా ఇష్టాలకు తల దించుకోవలసిన స్థితికి కలెక్టర్ మనసు ఎంత బాధపడి వుంటుందో! అయ్యో, పాపం!


**నాణ్యమైన వరి విత్తనములు**

ఫౌండేషన్ సీడ్ నుంచి తయారు కాబడిన, NLR 30242 (లావులు) రకం నాణ్యమైన వరి విత్తనములు (కొత్తవి) అమ్మకమునకు సిద్ధంగా వున్నవి. కావలసిన వారు సంప్రదించవలసినది.

**ఫోన్: 0861 - 2368174**


**శ్రద్ధాంజలి**



పురప్రముఖులు, సహృదయ
పుణ్యమూర్తి ఎన్నో కుటుంబాల్లో
దీపం వెలిగించి ఉద్ధరించిన
ఉదార సహృదయులు, స్నేహశీలి,
మహనీయ గుణ గరిష్ఠులు,
ఆదర్శమూర్తి నా అభ్యున్నతికి అన్ని
విధాల చేయూతనిచ్చి
ఆశీర్వదించిన
శ్రీ ఎస్.ఎన్.రాయల్‌రెడ్డి గారి
(రిటైర్డ్ అసిస్టెంట్ లేబర్ కమీషనర్)
మరణం తీరనిలోటు.
ఆ మహానుభావునికి భక్తితో
శ్రద్ధాంజలి ఘటిస్తూ... ఆయన
ఆత్మ పరమాత్మలో సంలీనం
కావాలని ప్రార్థిస్తున్నాను. వారి
కుటుంబానికి నా ప్రగాఢ
సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను.

ఇట్లు
డి.వి.వసంత మాధవరావు
నెల్లూరు




